ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం। 10। సెప్టెంబర్। 2025 । పేజీలు 7

క్రిస్టియన్ మెడికల్ కాలేజీ (సిఎంసి) వెల్లూరును సందర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



3

# రూ. 600 కోట్లతో పోచారం ప్రాజెక్టు అభివృద్ధికి ప్రతిపాదనలు

ఎల్లారెడ్డికి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరా.. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

5





6

# బోధన్ రూరల్ పీఎస్‌ను పరిశీలించిన ఎస్పీ







7

# గాంతెండుతోంది..!

# పోచారం ప్రధాన కాలువ మరమ్మతులు వారం రోజుల్లో పూర్తి





## ఇరిగేషన్ ఈఈ మల్లేష్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్9(ప్రజాజ్యోతి). ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోచారం ప్రధాన కాలువకు ఏర్పడిన గండ్లు,తెగిన కాలువ కట్టల మరమ్మత్తులు వారం రోజుల్లో పూర్తి చేసి రైతులకు నిరందిస్తామని ఇరిగేషన్ ఈఈ మల్లేష్ అన్నారు. మంగళవారం మండలంలో భారీ వర్షాల కారణంగా మాల్తుమ్మెద,నాగిరెడ్డిపేట్ గ్రామంలో గండిపడ్డ చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పోచారం ప్రధాన కాలువకు రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తు పనులు చేపడుతున్నామని,ఈ కాలువకు 18 చోట్ల గండ్లు ఏర్పడగా,5 చోట్ల కాలువ కట్టలు తెగి భారీగా నష్టం జరిగిందని,వాటి మరమ్మత్తులు చేసి రైతులకు సాగు నీటిని అందించేందుకు పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు.మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో పటేల్ చెరువు తెగిపోయి ప్రధాన కాలువ కట్ట కోతకు గురై భారీగా గండి ఏర్పడిందని దీనిని తాత్కాలిక మరమ్మత్తుల కోసం 33 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో చెరువు కట్ట,ప్రధాన కాలువ కట్ట మరమ్మతులకు 26 లక్షలతో మరమ్మత్తులు పనులు చేపడుతున్నామని అందులో భాగంగా గండి పడ్డ చెరువు పనులను సోమవారం ప్రారభించమని ఆయన తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థాయిలో 87 చోట్ల చెరువులు,కుంటలు, కాలువలు,తదితర పనుల మరమ్మతులు కోసం 25 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.వారం రోజుల్లో పోచారం ప్రధాన కాలువ మరమ్మత్తులు పూర్తి చేసి సాగు నీరు అందజేస్తామని వివరించారు. వారి వెంట డీఈ వెంకటేశ్వర్లు,వర్క్ ఇన్స్పెక్టర్ యాదగిరి ఉన్నారు.

## పోచారంపై బురదజల్లే వారు ఎంతటివారైనా ఊరుకోం

**-భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగులుగొండ !**

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి). బీర్కూర్ మండలములోని భైరాపూర్ గ్రామంలో అసైన్డ్ భూములు కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసిన మాట వాస్తవమేనని, కానీ కేవలం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులే కబ్జా చేశారని ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగులుగొండ విమర్శించారు. భైరాపూర్ గ్రామంలో అయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా భైరాపూర్ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామంలో అసైన్డ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం అభినందనీయం, కానీ ఒక పత్రికలో పోచారం అనుచరులే కబ్జాకు పాల్పడ్డారని వ్రాయడం అవాస్తవమని దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఆ పత్రిక విలేకరి మరోమారు పోచారంపై గానీ, అయన అనుచరులపై గానీ, పిచ్చి పిచ్చిగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

పోచారం ఎలాంటి వారో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజలకు తెలుసని, అయనను ఏమీ చేయలేక ఇలాంటి దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేయడం సరి కాదన్నారు , దానికి కొంతమంది విలేకరులు జై కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్త వ్రాసిన విలేకరిని తాము నిలదీయగా తనకు భైరాపూర్ గ్రామానికే చెందిన గుమ్మ లక్ష్మన్ చెబితే రాశానని అనడంతో తప్పుడు వార్త రాసిన ఆ విలేకరి విజ్ఞతకే వదిలేశామని అన్నారు. అసైన్డ్ భూముల కబ్జా విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ భైరాపూర్ గ్రామానికి విచ్చేసి అసైన్డ్ భూములపై బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్, టి. నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాంబాబు, జాదవ్ పండరి పటేల్, పందుల లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఘనపురం లక్ష్మణ్, తనబుద్ధి సంజీవ్, డోన్ గాం భూమయ్య, శ్రీరామ్ అనసూయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్09(ప్రజాజ్యోతి): నాగిరెడ్డి పేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ తండ్రి,వెంకంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాకర్ రెడ్డి తల్లి,ఇటీవల మరణించడంతో మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,మైనారిటీ అధ్యక్షులు ఇమాం,సీనియర్ నాయకులు రాంచంద్రరెడ్డి,సురేందర్ గౌడ్,షాహిద్ పాషా, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9. బీబీపేట్ మండల కేంద్రంలో గల మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మరియు మండల రెవెన్యూ కార్యాలయంలో కాళోజి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ కాలేజీ గొప్పతనం గురించి తెలుగు సాహిత్యానికి కాళోజి చేసిన కృషి నీ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట్ మండల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మండలాభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్. ఎంపీఓ ఆబ్బాగౌడ్. మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు పుర ప్రముఖులు కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోట దుర్గమ్మ ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). బాన్సువాడ పట్టణంలోని కోట దుర్గమ్మ ఆలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పద్మ నరేష్, గౌరవ అధ్యక్షుడిగా చిదుర శివకుమార్, ఉపాధ్యక్షుడిగా బుడాల సాయిలు, కార్యదర్శిగా దాసరి బాలకృష్ణ, జాయింట్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా పత్తి మహేందర్, సహాయ కోశాధికారిగా నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ గౌరవ అధ్యక్షులు పత్తి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు గంగాధర్, రాజా, ఉప్పరి లింగం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్'పై శిక్షణ!

బీర్కూర్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). విద్యార్థుల లో పర్యావరణహిత ఆలోచనలు పెంపొందించేం దుకు కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ ఏవం హరిత విద్యా లయ రేటింగ్(ఎస్ఏహెచ్వీఆర్) 'పై బీర్కూర్ మండలంలోని జడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి వెంకన్న మాట్లా డుతూ.. నూతన విద్యావిధానంలో భాగంగా పాఠ శాల స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ పాటించడం తోపాటు హరిత పాఠశాలలు నెలకొల్పేందుకు కేం ద్రప్రభుత్వం దేశంలోని అన్ని పాఠశాలల్లో గ్రేడింగ్ ఇవ్వనుందన్నారు. మంచి గ్రేడిం గ్ వచ్చిన పాఠశాలలకు రాష్ట్రస్థాయిలో రూ.లక్ష నగ దుతోపాటు పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఉచి తంగా విహారయాత్ర కల్పించనున్నట్లు చెప్పారు. సర్వేలో భాగంగా పాఠశాల వివరాలు, ఫొటోలను అప్లోడ్ చేయాలన్నారు సర్వేలో పాల్గొ న్న ప్రతి పాఠశాలను సంబంధిత అధికారి సంద ర్శించి ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేస్తారని చెప్పారు. మండలానికి ఉత్తమ పుర స్కారం వచ్చేలా ప్రతి ఒక్క హెచ్ఎం కృషి చేయాలనీ ఆర్ పి సత్యనారాయణ, తెలిపారు

## యువజన సంఘం అధ్యక్షుడిగా రాకేష్

గాంధారి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో సోమవారం రాత్రి మున్నూరు కాపు మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ మున్నూరు కాపు మండల అధ్యక్షుడు ఆకుల బాలకిషన్, పట్టణ అధ్యక్షుడు పత్తి సాయిలు మాట్లాడుతూ, కొత్త కమిటీని ప్రకటించారు.పట్టణ యువజన సంఘం అధ్యక్షులుగా ఆకుల రాకేష్, ఉపాధ్యక్షుడిగా కనకంటి అనిల్, కోశాధికారిగా బోరాంచ గంగ సాయిలులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు సంఘం పట్ల విశ్వాసం ఉంచినందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, నేరెళ్ల సంతోష్, ఏల్లు స్వామి, తాడ్వాయి విట్టల్, నాగరాజు, గోపాల్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో వ్యాయామ పరీక్షలు

గాంధారి, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో సోమవారం వ్యాయామ చికిత్సా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను డాక్టర్ స్వాతి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి పాఠశాలను సందర్శించి, నరాల బలహీనతతో బాధపడుతున్న విద్యార్థులు, విద్యార్థినులు ఈ పరీక్షల ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. వారానికి రెండు సార్లు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్ర పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, రిసోర్స్ టీచర్ సాయన్న, సిఆర్పి షాహిద్తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామమచ్చా సహకరసంఘం అధ్యక్షుడి నుండి జిల్లా అధ్యక్షుడిగా.. సాయిలు!



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి). బాన్సువాడ మండలములోని సోమేశ్వర మచ్చ సహకార సంఘం గ్రామ అధ్యక్షుడుగా కొనసాగుతూ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అనేది ఆయన నైజాం, చిన్న కిరణ కొట్టు నుండి జిల్లా అధ్యక్షుడిగా ఏదిగినందుకు చాల ఆనందంగా ఉందన్నారు నా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడి దొడుకులు ఎదుర్కొని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు,గంగపుత్రులకు నా వంతు సహకారం అందించి మీ రుణం తీర్చుకుంటామన్నారు.

## 58 వ సారి రక్తదానం చేసిన యువకుడు

సదాశివనగర్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి). కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఆడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో ఓ మహిళకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రౌతు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# క్రిస్టియన్ మెడికల్ కాలేజీ (సిఎంసి) వెల్లూరును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). తమిళనాడులోని ప్రసిద్ధ క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) వెల్లూరును జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం సందర్శించారు. 125 ఏళ్ల చరిత్ర గల ఈ సంస్థ దేశంలోని అత్యంత విశ్వసనీయ వైద్య సేవా కేంద్రంగా పేరుగాంచిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధారణ చికిత్సల నుండి అత్యాధునిక శస్త్రచికిత్సల వరకు విస్తృతమైన వైద్య సదుపాయాలు, నర్సింగ్, ఎంబీబీఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు, ఆధునిక పరిశోధనలు, ప్రజారోగ్య శిబిరాలు నిర్వహించడం సీఎంసీ ప్రత్యేకతగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని కలుసుకుని వారు అందిస్తున్న ప్రజా సేవలను అభినందించారు. జుక్కల్ నియోజకవర్గంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన అభ్యర్థన మేరకు సీఎంసీ వైద్య బృందం త్వరలో జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు.




## రేషన్ డీలర్ కుటుంబానికి పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



రామారెడ్డి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలోని రేషన్ డీలర్ దత్తు ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడం వలన వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే ,మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, లాగల మహిపాల్, నర్సారెడ్డి, బుచ్చిరెడ్డి, రాంరెడ్డి,జంగం లింగం, కదునూరి రామ్ చంద్రం, రామారెడ్డి ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఆయా పంటల సాగు విస్తీర్ణం ఏవో భాను శ్రీ

రామారెడ్డి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలో రైతులు వేసిన వివిధ రకాల పంటల విస్తీర్ణం 2024 – 25 ఖరీఫ్ సీజన్ కు గాను 15250 ఎకరాలు పంటలు వేశారు. అదేవిధంగా ఈ యొక్క ఖరీఫ్ సీజన్ 2025–26 కు గాను 15385 ఎకరాల విస్తీర్ణంలో పంటలు వేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా యూరియా పంపిణీ విషయంలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో 1285 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయగా, ఈ యొక్క ఖరీఫ్ సీజన్ లో ఇప్పటివరకు 1222 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుంది అని, రైతుల ఎవరు కూడా ఆధర్య పడకుండా ఉండాలని ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్, తెలిపారు.

## గ్రామాలలో ఫీవర్ సర్వే.

భిక్కనూరు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి). బిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో పెద్ద మల్లారెడ్డి, రామేశ్వర పల్లి, ర్యాగట్లపల్లి ,బక్క తండాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఫీవర్ సర్వే కార్యక్రమాలను నిర్వహించి ,అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత గురించి,సీజనల్ వ్యాధులను గురించి అప్రమత్తం చేస్తూ,తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణాధికారి వెంకటరమణ శ్యామల, మాధవి, యాదమ్మ, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

### జిల్లా పిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి




రామారెడ్డి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయలుగా ఎన్నికైన సందర్భంగా పోసానిపెట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి పాఠశాలలోని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా బి. రాజలింగం, ఎండి. షకిల్,ఎం. నరేష్ రెడ్డి, అలాగే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు కె . శ్రీనివాస్,పాఠశాల హెడ్మాస్టర్ నాగభూషణం,డి.నారాయణ,లను ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా10 వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఇలాంటి ఉపాధ్యాయులను సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షలలో గత సంవత్సరం ఫలితాల వలె విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావాలని సూచించారు.

## వైద్యసేవలు...

రాజంపేట సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం పొందుర్తి గ్రామంలో నిర్వహించిన శిబిరంలో అవసరమైన వారికి మందులు పంపిణీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. తీవ్ర జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం కారణంగా సీజన్ వ్యాధులు విస్తరే అవకాశముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పై అవగాహన

### వైద్యాధికారి సురేష్

రామారెడ్డి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో పౌష్టిక ఆహారం గురించి అవగాహన సదస్సు నిర్వహించిన వైధ్యదికారి డా సురేష్ విద్యార్థులకు పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం పిల్లల ఆరోగ్యం కోసం పౌష్టిక ఆహారం అందించాలని మరియు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి జబ్బులు రావు అని పలు రకాల సూచనలు చేశారు. వంటకు ఉపయోగించే కూరగాయలు అవసరమైన సామాగ్రిని ఎప్పటికీ అప్పుడు శు భ్రపరిచి ఉపయోగించాలని ప్రిసిపాల్ కి చూచించారు. ఈ కార్యాక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, వైద్య సిబ్బంది జార్జ్, ఏఎన్ఎం రజిత,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ!

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) బాన్సువాడ మండలం హన్మాజిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డి ఎం హెచ్ వో విద్యా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది విధి నిర్వాహణ, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్యసేవలు అందించాలని సూచించారు. అలాగే ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

## పిట్లంలో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



పిట్లం సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి). పిట్ల%శీ% మండలంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గించి దేశ ప్రజల.పై ఆర్థిక భారం తగ్గించినందుకు కృతజ్ఞతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మండల అధ్యక్షుడు గుండా సాయిరెడ్డి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల బడుగు బలహీన వర్గాలపై ఆర్థిక భారంతగ్గిందని తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల ఉపాధ్యక్షులు సాయి గౌండ, లాకావత్ గోపాల్ , బెజుగం నర్సింలు అభినయ్ రెడ్డి, జగదీష్, రాము అశోక్ రాజ్ ,రాందాస్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బిక్కనూరు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి). భిక్కనూర్ మండల లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద జి.ఎస్.టి స్లాబ్ తగ్గించినందుకుగాను, మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలపై 18% 12% ఉన్న పన్నును 5□ నుండి 0□ భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని పడకుండా చేశారని, ఇన్సూరెన్స్ కి జి ఎస్ టి ఎత్తివేయటం ద్వారా అందరికీ బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా చూసినందుకు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఎరువుల పైన మరియు వ్యవసాయ పనిముట్ల పైన అలాగే ఎలక్ట్రానిక్ వస్తువుల పైన వాహనాలపైన నిత్యవసర వస్తువుల పైన బడుగు బలహీన వర్గాలకు ,దేశ ప్రజల కు ఆర్థిక భారం తగ్గించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి ,తిరుమలేష్, రంజిత్, నరేందర్, ఏక్ నాథ్ ,బాల్ లింగం, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ బహుమతికి ఎంపికైన మదం స్వామి



రాజంపేట సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). గణిత బోధనలో వినూత్న పద్ధతులు అవలంబిస్తూ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పి 16 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలందించిన మదం స్వామి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ బహుమతికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన పనిచేస్తున్న శివాయిపల్లి గ్రామ పాఠశాలలో గ్రామ పెద్దలు, పాఠశాల నిర్వహణ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. మా గ్రామ పాఠశాలలో ఇలాంటి ప్రతిభావంతులైన ఉపాధ్యాయుడు ఉండటం గర్వకారణమని, ఆయన కృషి వలన గ్రామ విద్యార్థులకు ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఐకెపి వివోఏ సంక్షేమ సంఘం నూతన కమిటీ




గాంధారి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో మంగళవారం రోజు మండల ఐకెపి, వివోఏల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు పఠాన్ గౌస్ ఖాన్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన వారిలో మండల అధ్యక్షురాలిగా ప్రభావతి రెడ్డి, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీ ప్రియా, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీదేవి, సహాయక కార్యదర్శిగా లక్ష్మి, కోశాధికారిగా కవిత బాధ్యతలు స్వీకరించారు.మండల కమిటీ సభ్యులుగా వినోద్, శ్రావణి, స్వప్న, భార్గవి, భీమ్ రావు, మోహన్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ గంప గోవర్ధన్

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ 7 వార్డు మెంబర్ కొప్పుల సుదర్శన్ గారి తండ్రి కొప్పుల బాలరాజు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ గారు వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమశించారు ఈ కార్యక్రమంలో కొత్త రాజు చిన్నం మల్లేష్ కడారి మల్లేష్ గాండ్ల శ్రీనివాస్ దుబ్బాక నరసింహులు బండి అశోక్ కొప్పుల సుదర్శన్ కొత్త సురేష్ బాలమల్లు రవీందర్ రెడ్డి సిద్ధం స్వామి కొప్పుల రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాళోజి జయంతి ఉత్సవాలు

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9. బీబీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ కవి, ఉద్యమకారుడు కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు కలిసి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాళోజీ గొప్పతనం గురించి, తెలంగాణ సాహిత్యానికి కాళోజీ చేసిన కృషి గురించి విద్యార్థులకు తెలియజేశారు. వలస పాలనలో వెనకబాటు పట్టిన తెలంగాణ భాషను, తెలంగాణ అస్తిత్వాన్ని ఉన్నతంగా నిలబెట్టడంలో కాళోజీ పాత్ర మరువలేనిది అని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, భాషను ముందుకు తీసుకువెళ్లడంలో విద్యార్థుల కర్తవ్యాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, నరేష్, సురేందర్, వెంకటస్వామి, భాస్కర్, రాము, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రామారెడ్డి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఘనంగా సన్మానించిన మండల విద్యాధికారి ఆనంద్ రావు,అదేవిధంగా తదుపరి రామారెడ్డి మండల విద్యా వనరుల కేంద్రానికి మద్దికుంట ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు బాలకిషన్ పది కుర్చీలను బహుకరించడం జరిగింది. అతనిని మండల విద్యాధికారి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయిలో ప్రాథమిక అక్షరాస్యత,ప్రాథమిక సంఖ్య శాస్త్రం ప్రదర్శన

భిక్కనూరు సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి) . జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక సంఖ్యాశాస్త్రం మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాల లోని ఉపాధ్యాయులు వారు తయారు చేసిన బోధన ఉపకరణాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించిన జ్ఞాన ప్రకాష్ రెడ్డి

బిక్కనూరు సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలోని బాలికల పాఠశాలలో టీచర్స్ డే ని పురస్కరించుకొని కౌసల్యాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి" ఇకిగాయ్" అను పుస్తకాలను బహుకరించడం జరిగింది. ఆగస్టు 15న జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం 50 మంది బాలబాలికలకు స్పోర్ట్స్ జెర్సీలు మరియు షాట్స్ కౌసల్యదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దవచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా అమూల్యమైనదని, అందులో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, చేరిపినా చెరగనిది కేవలం విద్య మాత్రమే అని, విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## కాళోజి తెలంగాణ యాస, మాండలికానికి పెద్దపీట వేశారు !

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి). బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం, ఐక్యూఏసీ, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఐ.గంగాధర్ అధ్యక్షత వహించారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాళోజీ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా తెలంగాణ యాసకు, మాండలికాలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడినందుకు జైలు శిక్ష అనుభవించడమే కాక, వరంగల్ నగర బహిష్కరణను కూడా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి గోపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వినయ్ కుమార్, ఎన్ సీసీ అధికారి కృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారులు పి. శ్రీనివాస్, రాజేష్, అనిత, అధ్యాపకులు శంకర్రావు, బట్టు విటల్, శేఖర్, సుధాకర్ రెడ్డి, వినోషన్, మనోహర్ పాల్గొన్నారు.




## ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషోత్సవాలు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 09. మంగళవారం ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) డిగ్రీ కళాశాల యందు తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగు భాషావిభాగం, ఐ క్యు ఏసి ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ గంగాధర్ కాళోజీ చిత్రపటానికి పుష్పమాలంకరణ చేసిన పిదప మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రకటించిందని, తెలంగాణ యాసకు, మాండలికాలకు కాళోజి పెద్ద పీఠను వేసినారని అన్నారు. కాళోజీ నారాయణరావు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడడం వల్ల జైలు శిక్షను అనుభవించినాడని వరంగల్ నుండి నగర బహిష్కరణను పొందినాడని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి నిజాం సర్కారు బహిష్కరించిన విద్యార్థులను నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించినాడని పేర్కొన్నారు. ఈయన 1914 సెప్టెంబర్ 9వ తారీఖు నాడు కర్ణాటక రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలో జన్మించినాడని వరంగల్ లోని మడికొండలో స్థిరపడినాడని ఈయన ఆంగ్లము, కన్నడ, మహారాష్ట్ర, ఉర్దూ తెలుగు భాషల్లో ప్రావీన్యుడైన ప్రజా కవి అని పేర్కొన్నారు. తెలంగాణ ఆంధ్ర పెత్తందారీ పోకడలను భాషను, యాసలను ఈసడించుకునే ఆంధ్రులను ప్రాంతీయతరుడు అయితే పారగుద్ద%శీ% అని తెలంగాణకు అన్యాయం చేసే ప్రాంతం వాడైతే పాతరేస్తాం అనే నినాదంతో నా గొడవ అనే కావ్యాన్ని రచించినాడని పుట్టుక నాది, చావు నాది బ్రతుకంతా దేశానిది,తెలంగాణది అని నినదించినాడని. ఈయన శాసనమండలి సభ్యునిగా సేవలు అందించినారని అదేవిధంగా భారత అత్యున్నత రెండవ పురస్కారమైన పద్మ విభూషణ్ పొందినారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి గోపాల్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ వినయ్ కుమార్, ఎన్ సి సి అధికారి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి. శ్రీనివాస్, డాక్టర్ రాజేష్, అనిత సీనియర్ అధ్యాపకులు డాక్టర్ శంకర్రావు, డాక్టర్ బట్టు విటల్, శేఖర్, సుధాకర్ రెడ్డి, వినోషన్, మనోహర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళోజి జయంతి..



గాంధారి సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజి జయంతి పురస్కరించుకొని నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి మాట్లాడుతూ “తెలంగాణలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను తన కలముతో ఎలుగెత్తి ప్రజలను చైతన్యపరిచిన మహానుభావుడు కాళోజి నారాయణరావు. ఒక్క సిరాచుక్క లక్షలాది మెదళ్లను కదిలించగల శక్తి ఆయన పద్యాలలో ఉంది” అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా ఉపాధ్యాయులు వాణి, సాయిలు ఆధ్వర్యంలో విద్యార్థులు పద్యాలు, సామెతలు, కవితలు, నృత్య ప్రదర్శనలు, పొడుపు కథలు, శ్లోకాల పోటీలలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ “కాళోజి తెలంగాణ మాండలికానికి నిలువెత్తు నిదర్శనం. మాతృభాష అమ్మలాంటిది, అన్యభాషలు నేర్చుకున్నా తల్లి భాషను మరువకూడదు. దేశభాషలందు తెలుగు లెస్స” అని పేర్కొన్నారు. తరువాత పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయగా, ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన తెలుగు భాషా ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకం చేశారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 9. బిబిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బీబీపేట మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద స్లాబ్ లను తగ్గించినందుకు గాను మండల అధ్యక్షులు మన్నె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మన్నే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాల పై 18%, 12% ఉన్న పన్నును 5%, 0% శాతానికి భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని పడకుండా చూశారని, ఇన్సూరెన్స్ కి %+రూ% నీ ఎత్తివేయటం ద్వారా అందరికీ భీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా చూశారని, వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువుల పైన మరియు వ్యవసాయ పనిముట్ల పైన అలాగే అనేక ఎలక్ట్రానిక్ వస్తువులపై, వాహనాల పైన నిత్యవసర వస్తువుల పైన బిజెపి ప్రభుత్వం %+రూ% భారీగా తగ్గించడం వల్ల దేశ ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మన్నె ప్రవీణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క రవీందర్ పట్టణ అధ్యక్షులు సురేష్ దేవరాజు గౌడ్ రమేష్ స్వామి గౌడ్ మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై ఉరి వేసుకొని వ్యక్తి మృతి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 09. బాన్సువాడ మండలంలోని దాలమల్ గుట్ట కాలనీ బాన్సువాడ నివాసుడైన బంజ కల్లప్ప తండ్రి పేరు జగన్ వయసు 35 సంవత్సరాలు, తాగుడుకు బానిస అయి ఇంట్లో ఎవరు లేని సమయంలో తలపులు లోపల నుండి వేసుకొని ఫ్యాన్ కు చీర తో ఉరి వేసుకున్నాడు. ఎంత అరిచిన తలుపులు తీయకపోయేసరికి ఆమెకేకవేసి చుట్టుపక్కల వారిని పోగు చేసి తలుపులు బద్దలు తో తన భర్త ఫ్యాన్ కు ఉరి వేసుకోవడంతో ఆమె ఒకసారి కేకలు వేయడం జరిగింది భార్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు.

## ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

**-ఎంపీడీఓ ప్రభాకర్ చారీ**

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్(ప్రజాజ్యోతి): విద్యారంగంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ ప్రభాకర్ చారీ అన్నారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన



కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో ప్రభాకర్ చారి జ్యోతి ప్రజ్వలన చేసారు.వారు మాట్లాడుతూ చాలామంది పేద,మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని,వారికి సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.
వేలాదిమంది భవిష్యత్తును సన్మార్గంలో నడిపే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

నాగిరెడ్డిపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా స్రవంతి ప్రాథమికోన్నత పాఠశాల,లింగంపల్లి కలాన్ కిష్టయ్య ప్రాథమికోన్నత పాఠశాల, చీనూర్ రమణి ప్రాథమిక పాఠశాల, మాల్తుమ్మెద బాలికలు,జి శైలజ ప్రాథమికోన్నత పాఠశాల నాగిరెడ్డిపేట్,స్వర్ణలత ప్రాథమిక పాఠశాల, కిచ్చన్నపేట,ఎన్ఎస్ఎన్ మూర్తి ప్రాథమికపాఠశాల, బంజారా తాండా,లక్ష్మీ తులసి ఎల్ఎఫ్ఎచ్ఎం ప్రాథమిక పాఠశాల మాల్తుమ్మెద బాలురు, నాగలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాల్తుమ్మెద,ఆనందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూరు,సురేఖ సీఆర్టీ కేజిబివినాగిరెడ్డిపేట,జోత్స్నరాణి పిజిటి మోడల్ స్కూల్ నాగిరెడ్డిపేట్ ఎంపికయ్యారు.వారికీ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,వెంకట్ రెడ్డి,వెంకట్ రాజు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# 600 కోట్లతో పోచారం ప్రాజెక్టు అభివృద్ధికి ప్రతిపాదనలు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 9( ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్,ఎల్లారెడ్డి మండలాల రైతుల వరప్రదాయని అయినా పోచారం ప్రాజెక్టు అభివృద్ధి కోసం 600 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలో నిధులు మంజూరు అవుతాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. మంగళవారం నాగిరెడ్డిపేట మండలంలోని పల్లె బోగడా తండా,జానకంపల్లి, నాగిరెడ్డిపెట్ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గత 10 రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నాగిరెడ్డిపేట్ గ్రామంలో గండి పడ్డ పటేల్ చెరువు,పోచారం ప్రధాన కాలువ కట్టలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన గండిపడ్డ చెరువుల మరమ్మత్తులు చేపడుతున్నామని, భారీ వరదల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందించేలా కృషి చేస్తానని తాత్కాలిక మరమ్మత్తుల కోసం జిల్లాకు పది కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వారు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోచారం ప్రాజెక్ట్ భారీ వరద వచ్చిందని 103 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాజెక్టు ఇంతటి భారీ వర్షానికి తట్టుకొని పటిష్టంగా నిలబడడం మన అదృష్టమని అన్నారు.పోచారం ప్రాజెక్ట్ కు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, భారీ వర్షాల కారణంగా పంటలు నీట మునిగి పంట నష్టం జరిగిందని ,ఇసుక మెటలు వేసి రైతులు భారీగా నష్ఠపోయారని వారిని కూడా ఆదుకునేలా కృషి చేస్తానని అన్నారు.రైతులను ఆదుకోవడానికి ఎల్లారెడ్డికి ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరానని ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు.అలాగే భారీ వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్లకు 4 వేల చొప్పున పరిహారం చెల్లించామని, ఇండ్లు కూలిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థ సింహారెడ్డి,ఈఈ మల్లేష్,డీఈ వెంకటేశ్వర్లు,తహశీల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నర్సింహా రెడ్డి,ఇమాం,సురేందర్ గౌడ్,సుధాకర్, లక్ష్మణ్ ఠాగూర్,షాహిద్ పాషా,నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షులు సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టల మరమ్మతులు ఎప్పుడు

**మండిపడ్డ బారాస నేతలు**

ఎల్లారెడ్డి, సెప్టెంబర్- 09(ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు మండలాలలో చెరువులు కుంటలు తెగిపోయి పంటలు మునిగిపోయిన విషయం తెలిసింది.కానీ వరదలు వచ్చి 15 రోజులు గడుస్తున్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధి గాని స్పందించిన దాఖలాలు లేవని ఎల్లారెడ్డి మండల, పట్టణ బారాస అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్ కుమార్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు తెగిపోయిన చెరువు కట్టలను మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా వరదలు వచ్చి 15 రోజులు గడుస్తున్న అధికారులు ఏ ఒక్క చెరువు వద్దకు వెళ్లి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని వారు ఆరోపించారు కేవలం పోచారం ప్రాజెక్టు పరిధిలో ఉన్న పటేల్ చెరువుతోపాటు అయిదారు చెరువుల కట్టలు తెగిపోయిన అధికారులు మాత్రం ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. చేపట్టకపోతే పంటలు చెడిపోయి భారీగా నష్టం కలుగుతుందని వారన్నారు. వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని చెరువు కట్టలను మరమ్మతులు చేపట్టి రైతులను సకాలంలో ఆదుకోవాలని లేని యెడల రైతులతో మమేకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



## కాళోజీ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -9(ప్రజా జ్యోతి): కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం రచనలు ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణరావు అని ఎల్లారెడ్డి పార్థ సింహరెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు ప్రజాకవి పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి కాళోజి బాటలు వేశారని ఆయన జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణం అని పేర్కొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రకాష్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి తెలుగు భాష ప్రజల అవసరాల కోసం కాలోజీ నిరంతరం కృషి చేశారని అన్నారు. తన కవితలు రచనల ద్వారా ప్రజలు స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక ప్రసిద్ధ ప్రజాకవి మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు.ఉద్యమకారుడిగా, రాజకీయ కార్యకర్తగా, గొప్ప కవిగా కాళన్నగా పేరు గడించారని కొని యాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమాలకు ప్రతిధ్వనిగా నిలిచిన మహనీయుడు కాళోజీ అని కీర్తించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సహాయం చేయడం సంతోషకరం

ఎల్లారెడ్డి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి): ఆగస్టు నెలలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వారం రోజులపాటు కుండపోత వర్షాలు కురవడంతో భారీగా ఆస్తి, నష్టం సంభవించింది. కొన్ని ప్రాంతాల్లో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం నీటిలో మునిగిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పలు గ్రామాల్లో చెరువు, కాలువలకు గండ్లు పడ్డాయి. కొన్నిచోట్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. నాలుగైదు రోజులపాటు జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రహదారిపై సైతం వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరదలవల నష్టపోయిన ప్రజలకు అండగా నిలిచేందుకు కామారెడ్డి లయన్స్ క్లబ్ ముందుకొచ్చిందని ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో 125 మంది వరద బాధితులకు నిత్యవసర సరుకులు కీట్లను కామెడిజు లయన్స్ క్లబ్స్ జిల్లా గవర్నమెంట్ అమర్నాథ్ సరుకులను ఆర్డిఓ చేతుల పంపిణీ చేశారు. తమ క్లబ్




తరఫున మరో వెయ్యి మంది బాధితులకు నిత్యవసర వస్తువులు అందజేస్తామని తెలిపారు. ఆపదలో తమను ఆదుకున్న లయన్స్ క్లబ్ కు అధికారులు వరద బాధితులు అభినందించారు.

# బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన సిపి

సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించడం జరిగింది. ముందుగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యూనిఫామ్ టర్న్ అవుట్ మరియు కిట్ ఆర్టికల్స్ చెకింగ్ చేశారు. అనంతరం బోధన్ ఏసిపి, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , బోధన్ రూరల్ ఎస్సై , లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది.బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీ పి. శ్రీనివాస్ , బోధన్ రూరల్ సిఐ శ్రీ విజయ్ బాబు , బోధన్ ఎస్హెచ్ఓ వెంకట నారాయణ , బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ , బోధన్ రూరల్ జె. మచ్చేందర్ , ఏడపల్లి ఎస్సై రమ , రెంజల్ ఎస్సై చంద్ర మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## పశువులకు వ్యాధి నివారణ టీకాలు

మోర్తాడ్ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ) మోర్తాడ్ మండల కేంద్రంలోని పశువులకు ఉచిత వ్యాధి నివారణ టీకాలను మంగళవారం మండల పశు వైద్యాధికారి గౌతమ్ రాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 450 గొర్రెలకు 140 మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకలను వేసినట్టు తెలిపారు పశు యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పశు సిబ్బంది ప్రభాకర్ జీవాల పెంపకదారులు చిన్న మల్లేష్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు సన్మానం

మోర్తాడ్ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ) మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులను పాలెం ఆదర్శ రైతు కుంట శ్రీనివాస్ సన్మానం చేశారు విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉన్నట్లయితే అదే గురుదక్షిణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులువేణుగోపాలరావు ఉపాధ్యాయులు నరసింహ స్వామి చంద్రశేఖర్ రాజేందర్ త్రివేణి మమత సైఫ్ అలీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీడీసీలను తక్షణమే రద్దు చేయాలి

మోర్తాడ్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి). మోర్తాడ్ మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద డిఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని విడీసీలను తక్షణమే రద్దు చేయాలని దళిత సంక్షేమ సంఘ సభ్యులు మంగళవారం నిరసన తెలిపారు అనంతరం ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో గౌడ సంఘమును వీడిసి బహిష్కరించరని తక్షణమే జిల్లా యంత్రాంగం సంధించి విడిసిలపై తక్షణమే చర్య తీసుకోవాలని రాజ్యాంగ విరుద్ధమని వెంటనే జిల్లా కలెక్టర్ వీడీసీలను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ అధ్యక్షులు ఎంరాజారాం ఉపాధ్యక్షులుఎం గంగాధర్ ఎం రాజేందర్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ దళిత సంక్షేమ సంఘం పాల్గొన్నారు

## రెండవ రోజు జరుగుతున్న క్రీడలు

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి) . కమ్మర్ పల్లి మండలంలోని అమీర్నగర్ గ్రామంలో మండల స్థాయి అంతర్పాఠశాల క్రీడలు రెండవ రోజ కొనసాగుతున్నాయి. ఉదయం నుంచే విద్యార్థులు, క్రీడాకారులు క్రీడాస్థలికి తరలి వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారు. రన్నింగ్,వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, లాంగ్జంప్ వంటి విభాగాల్లో పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. క్రీడలలో విజయం సాధించాలని ప్రతి పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు అఖండ ఉత్సాహంతో కసరత్తు చేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు హాజరై ఆటగాళ్లకు ధన్యవాదములు చేశారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ,శారీరక దారుఢ్యం పెంపొందుతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. రెండవ రోజు విజయవంతంగా పూర్తి కావడంతో రేపు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాముని తే లిపారు.



## మోర్తాడ్ లో ఎన్ హెచ్ వి ఆర్ శిక్షణ

మోర్తాడ్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి ). మోర్తాడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ ఎన్ హెచ్ వి ఆర్ పై శిక్షణ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ డి సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇందులో పరిశుభ్రత గురించి పారిశుధ్యం గురించి యాప్ లో నమోదు చేయాలని తెలిపారు అలాగే రిసోర్స్ పర్సన్ యాప్ పై శిక్షణిస్తూ పరిశుభ్రత పారిశుద్ధ్యం పర్యావరణ పరిరక్షణ చెట్లు నాటడం కిచెన్ గార్డెన్ నీటి సంరక్షణ హ్యాండ్ వాష్ తదితర అంశాలను పరిశీలించి యాప్ లో ఏ విధంగా నమోదు చేయాలో శిక్షణ ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభాకర్ ఆర్పి వినోద్ పాల్గొన్నారు

## చేపలు పట్టడానికి వెళ్లి చెరువులో పడి ఒకరి మృతి

సిరికొండ: సెప్టెంబర్, 9( ప్రజా జ్యోతి). సిరికొండ మండలం కొండాపూర్ గోప్య తాండ పరిధిలోని గంట తండాలో విషాదం నెలకొంది. సిరికొండ ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం గోప్యతాండ గ్రామానికి చెందిన భూక్య శంకర్ (59) సోమవారం మధ్యాహ్నం చేపలు పట్టడానికి కొండాపూర్ చెరువుకు వెళ్ళాడు, రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చందర్ కనిపించలేదు. అతని బట్టలు చెరువు గట్టు పైన కనిపించగా మంగళవారం గజ ఈతగాని సహాయంతో చెరువులో వెతకగా చెరువు లోపల చందర్ యొక్క మృతదేహం లభ్యమయింది. మృతుని కుమారుడు సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## దేవి తాండ గ్రామ శివారులో 44 రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపిన ట్రక్కు

**నిద్ర మత్తులో ట్రక్కును డి ఒకరు మృతి.**

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ):సెప్టెంబర్ 09 ఇందల్వాయి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆగి ఉన్న ట్రక్కునుఢీకొన్న సంఘటన మండల కేంద్రంలోని దేవి తాండ పెట్రోల్ బంక్ ఎదురుగా 44వ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం ఆగి ఉన్న ట్రక్కు.%డీ. చీూ. ఎ=%. 381040 గల ట్రక్కును హైదరాబాదు నుండి ఇచ్చోడ వెళ్తున్న బ్రీజా కార్. %డీ. చీశీ. ఎంశీ3జుం%9387.. లో ఉన్న ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి అదిలాబాద్ జిల్లా ఇచ్చోడా గ్రామానికి వెళ్తున్న కారు పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొనడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు నరసింహారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి. అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి విశాల్ రెడ్డికి స్వల్ప గాయాలు అయినట్టు తెలిపారు. వీరిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విశాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేసు నరసింహారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి. విశాల్ పై ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.




## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి): మద్యానికి బానిసై పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ధర్మారెడ్డి తండాలో చోటు చేసుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ధర్మారెడ్డి తాండ గ్రామానికి చెందిన కేతావత్ రాజు గత కొంతకాలంగా మద్యం సేవిస్తూ ఇంటివారితో గొడవ పడుతుండేవాడని, ఈ క్రమంలో భార్య లలిత తాగుడు మానేయాలని చెపుతు వస్తుందని.కాగా శనివారం సాయంత్రం తాగి ఇంటికి రావడంతో భార్య లలిత నిత్యం మద్యం సేవిస్తే ఆరోగ్యం పాడవుతుందని చెప్పడంతో ఆ రాత్రి 10 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడని,బంధుమిత్రుల వద్ద వెతకగా లింగంపేట్ గ్రామంలో కనిపించడంతో ఆదివారం మధ్యాహ్నం ఇంటికి తీసుకొచ్చారని, ఆ రాత్రి భోజనం చేసే నిద్రించగా కొద్దిసేపటికి బయటకు వెళ్లి పొలంలో ఉన్న గడ్డి మందును తాగాడని తాండావాసులు తెలపడంతో దింతో చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా,చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మృతుడి భార్య లలిత ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చీమన్ పల్లిలో కాలోజి జయంతి



సిరికొండ :సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం చీమన్ పల్లిలో రజాకవి కాలోజి నారాయణరావు జయంతిని నిర్వహించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఠాకూర్ జితేందర్ సింగ్ మాట్లాడుతూ.. నిజాం వ్యతిరేక పోరాటంలో కాళోజి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన కవిత్వం ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. ఆయనకు 1992లో పద్మ విభూషణ్ లభించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం సంబరాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాదే ప్రవీణ్, ముత్యం రెడ్డి, రాజారెడ్డి, నారాయణ, లక్ష్మయ్య, శంకర్, బాద్ శంకర్ బాబు, బక్కన్న, టైలర్ రాములు, గ్రామపంచాయతీ ఆఫీసర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధిక దిగుబడులతో లాభాలు సాధించాలి

ఎడపల్లి సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి). రైతులు వేసిన పంటలకు ఎలాంటి రోగాలు రాకుండా అధిక దిగుబడులతో లాభాలు సాధించాలని జెఎసి నాయకుడు పోల విఠల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి, ఠాణాకలాన్ గ్రామల రైతులు మంగళవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జెఎసి నాయకుడు పోల విఠల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన స్వంత ఖర్చులతో ముప్పై నుండి నాలపై మంది రైతులను ధర్మపురి, కొండగట్టు, వేములవాడ దర్శనానికి తీసుకెళ్తానని అన్నారు. రైతులు వేసిన పంటలకు ఎలాంటి చీడపురుగులు పట్టకుండా, ఎలాంటి రోగాలు రాకుండా అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండాలని అధిక దిగుబడులు సాధించి రైతులు అన్ని విధాల లాభాలు గడించాలని ధర్మపురి నరసింహ స్వామి, కొండగట్టు అంజన్న, వేములవాడ రాజరాజేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు అనిల్ రెడ్డి, పరుశు రాం,గాంధారి హనుమంత్ రెడ్డి, రవీందర్ గౌడ్, పరిగే సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, అయిటి సాయిరెడ్డి, గంగాధర్, గోపూరి శ్రీనివాస్, పరిగే సుమన్, సంతోష్ రెడ్డి, శ్యామ్, అజ్జాపు రవి, భాస్కర్ రెడ్డి, రవీందర్, సురేష్ తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు సత్యశోధక్ పాఠశాల అండగా నిలిచింది

సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలంలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కప్పల వాగు ఉధృతంగా పొంగి పెద్ద వాల్గోట్ గ్రామంలో వరద ఉధృతికి 45 కుటుంబాలకు తీవ్రంగా నష్టం జరిగింది. మంగళవారం మండలంలోని సత్యశోధ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య బాధితులను చూసి చలించి పోయారు. వారికి నా వంతుగా సహాయం చేస్తానని. 45 కుటుంబాల ఇంటింటికి వెళ్లి సుమారు 25 వేల రూపాయల నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య మాట్లాడుతూ.. భారీ వరదల వల్ల నష్టం జరిగిన కుటుంబాల పరిస్థితి దయనీయమని, మానవతా ఉదయంతో దాతలు సహకరించాలని, సకాలంలో ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గంగారాం సింగ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ గంగా దాస్, గాదరి నర్సారెడ్డి, పోత్నూర్ లింగం, రియాజ్, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ మూర్తి పట్ల అనుమానాలను ఏం లేవని కొడుకు రమేష్

ఇందల్వాయి మండల (ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 9. ఇందల్వాయి మండలంలోని తిరుమన్ పల్లి గ్రామానికి వలస వచ్చిన రమేష్ తండ్రి సూర్యనారాయణ. గత ఆరు సంవత్సరాల నుండి ఊరిలో మేస్త్రి పని చేసుకుంటూ జీవిస్తున్న తరుణంలో. వినాయక చవితి రావడంతో నేను నా భార్య ఇద్దరం కలిసి బద్దిమడుగు ప్రకాశం జిల్లా.గ్రామానికి వెళ్ళాము. మేము వెళ్లేటప్పుడు మా తండ్రి సూర్యనారాయణ తిరుమనపల్లిలోనే ఉన్నాడు. మేము వెళ్లి గత 12 రోజులు అవుతున్న. తిరిగి వచ్చి డోరు తీసేసరికి. మా నాన్న సూర్యనారాయణ. చనిపోయి ఏడూ ఎన్ని రోజులు అవుతుందని అతని దగ్గరికి ఎవరు వెళ్లలేదని కొడుకు రమేష్ అన్నారు. మేము వచ్చి తలుపు తీసి చూసేసరికి. కుళ్లిపోయి మంచంపై పడి ఉన్నాడు. దీనిపై మాకు ఎలాంటి అనుమానాలు లేవని ఆయన అనారోగ్యం వల్లనే చనిపోయాడని. మాకు ఎవరి మీద అనుమానాలు లేవని కొడుకు రమేష్. ఎస్సై సందీప్ కు వివరణ ఇచ్చారు. సూర్యనారాయణ కొడుకు రమేష్ ఇచ్చిన వివరణ ప్రకారం ఎస్సై సందీప్. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## కాళోజి నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించిన ఆదర్శ పాఠశాల

సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించిన ఆదర్శ పాఠశాల. సిరికొండ మండలంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో మంగళవారం కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. కాళోజి నారాయణరావు తెలంగాణ భాషకు పట్టం కట్టాడని, తెలంగాణ సంస్కృతిని పరిరక్షించాలని అన్నారు. తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా ప్రజల నాలుకపై సొగసైన పదాలతో ప్రజల నిత్య జీవితంలో ప్రతిబింబించే పలుకుబడులతో కాళోజి రచనలు సాగాయని ఆయన అన్నారు. ఆయన రచించిన "నా గొడవ" అందుకు ఎదురులేని నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చిన్ని గేయాలు కవితలు చదివి పలువురిని ఆకట్టుకున్నారు సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యాంతంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శ్రీధర్, రాజు, ప్రియ, రాజేందర్ లు కాళోజి నారాయణరావు జీవిత విశేషాలను తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సావిత్రి, ఉపాధ్యాయులు హేమలత, రమేష్, సాయన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం.

రెంజల్, సెప్టెంబర్ 09( ప్రజాజ్యోతి) : రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సాయన్న, రాజేశ్వర్ అక్టోబర్ మాసంలో పదవి విరమణ పొందే సందర్భంగా ముందస్తుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం పూలమలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం చెప్పలేని సేవలు అందించారని కొనియాడారు. సాయన్న రాజేశ్వర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బృందంతో సోదర భావంతో ప్రేమ అనురాగాలతో కలిసి మెలిసి ఉంటూ విద్యార్థినీ, విద్యార్థులు మన్ననలు పొందారని గుర్తు చేశారు. పదవి విరమణ పొందుతున్న సాయన్న, రాజేశ్వర్ లను ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని, విద్యార్థులు అభినందిచారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు సిహెచ్. బాబన్న, మాజీ ఎంపీటీసీ లింగన్న యాదవ్, మీకోసం మేము సేవ సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షులు టి. సోమలింగం గౌడ్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రభాకర్, రాములు, రాధా, లక్ష్మి, దేవమ్మ, సురేష్, సంధ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బదిలీ

సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బదిలీ. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ గడ్డం నందు రెడ్డి బదిలీపై వెళుతుండగా బ్రాంచ్ మేనేజర్ నిమ్మ నారాయణ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాదాస్ గ్రామ సంఘాల అధ్యక్షులు, ఐకెపి సిబ్బంది, బ్రాంచ్ సిబ్బంది, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 9, ( ప్రజా జ్యోతి). కమ్మర్ పల్లి మండలం పద్మశాలి కమ్యూనిటీ హాల్లో మంగళవారం లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు లుక్కా గంగాధర్, కార్యదర్శి రేవతి గంగాధర్, కోశాధికారి రమేష్,,సభ్యులు బద్రి, పాలేపు నర్సయ్య, ప్రదీప్, హైమద్, చంద్రశేఖర్,లింగారెడ్డి, ఏలేటి గంగాధర్, విజయ్, పవన్ మరి కొందరు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన అతిథిగా హాజరైన నిజామాబాద్ అదనపు డీసీపీ గట్టు బస్వ రెడ్డి, అమరనాథ్ డిస్టిక్ గవర్నర్, లు జ్యోతి ప్రజ్వలన చేశారు.వారు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి లయన్స్ క్లబ్ విశేషంగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. క్లబ్ సభ్యులు విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణలో సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సుధీర్ బాబు, నాగ రాజు, సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ అనిల్ రెడ్డీ, సుంకట్ బుచ్చన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, గౌరవ అతిథులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. సభా వేదికపై కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులను అభినందిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించిన డాక్టర్ రాజశ్రీ



ఇంగల్వాయి మండల (ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్. 9. ఇందల్వాయి పరిధిలో గల డిచపల్లి మండలం లోని 7 % బేటాలియన్ క్యాంపు లో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా %శ్రీశ్రీ% రాజశ్రీ ప్రారంభించారు.ఈ శిబిరంలో 60 సంవత్సరలపై బడిన వారు మరి డయాబెటిక్ చే భాదపడుతున్న వారు, పొగ త్రాగే వారు మద్యం సేవించే అలవాటు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధిగ్రస్తులు యొక్క కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి వారంకి మించి దగ్గు లేదా జ్వరం తో బాధపడుతున్న వారి యొక్క నిర్వహించడం జరిగింది. నిర్వహించడం జరిగింది వారికి ఎక్రే నిర్వహించడం జరిగింది. 150మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అందులో 80 మందికి ఎక్రే తీయడం జరిగింది. 30 మంది రోగులకు తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా %శ్రీశ్రీ% రాజశ్రీ మాట్లాడుతు ప్రజలందరికీ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది గ్రామంలో ఎవరైనా వారానికి మించి దగ్గు జ్వరముతో బాధపడుతున్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇందల్వాయినకు వచ్చి కేంద్రం ఇందల్వాయికి వచ్చి తెముడ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 7%ష్ట్ర% బేటాలియన్ కమండర్ పి. సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండర్.శరత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా రాజశ్రీ, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి. డా అవంతి, బెటాలియన్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా%శ్రీశ్రీ% అనుపమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యధికారి డా షారోన్ షైని క్రిస్టినా, జిల్లా టీ.బి కోఆర్డినేటర్ రవి,ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డా అరుణ్,డా%శ్రీశ్రీ% స్వప్న,మిట్టపల్లి సుచరిత, ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాలం, రాజేందర్, టీ.బి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ పద్మ హెల్త్ విజిటర్ సోమశేఖర్ డిఇఓ శంకర్ రాథోడ్,ల్యాబ్ టెక్నీషియన్ సాయికిరణ్, గౌతమి, ఆరోగ్య కార్యకర్త అరుంధతి, సంధ్య, ఆశా కార్యకర్తలు లక్ష్మి అరుణ, వనిత, సరిత పాల్గొన్నారు.

## గొంతెండుతోంది..!



ఎడపల్లి సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి). విద్యుత్ అధికారుల అలసత్వంతో ఆ గ్రామానికి వారం రోజుల నుండి త్రాగు నీరు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలోనీ ఎస్సీ ఎస్టీ కాలనీలలో త్రాగునీరు లేక కాలనీవాసులు వారం రోజుల నుండి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలకు త్రాగునీరు సరఫరా చేసి మోటార్ వద్ద ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో ఇబ్బంది తలెత్తిందని అన్నారు. ఇట్టి విషయం పై అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ శివారులోని ఓ రైతు పొలంలో ఉన్న బోరు మోటారు తో నీరు నాలుగు రోజులపాటు నీటిని సరఫరా చేసుకోగా అట్టి రైతు మోటారు కూడా మొరాయించడంతో తాగు నీటి తిప్పలు తప్పలేదు. గత రెండు రోజుల నుండి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న ఇతర రైతుల బావి మోటారు నుండి ఆటోలలో నీటిని తెచ్చుకుంటూ కాలం వెల్లదియాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు త్వరితగతిన చేసేలా చర్యలు చేపట్టి గ్రామ ప్రజలకు త్రాగు నీటిని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## చదువుతో పాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఎడపల్లి సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి). యువత చదువుతో పాటు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని పిట్లకృష్ణ మహారాజ్ భక్త బృందం శిష్యులు అన్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఎస్సి వసతి గృహంలో, వడ్డేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పిట్లకృష్ణ మహారాజ్ జన్మదినం సందర్భంగా భక్త బృందం శిష్యులు నోట్ బుక్స్, పెన్నులు,పండ్లను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటం కోసం,ధర్మ రక్షణ కొరకు నిరంతరం కృషి చేస్తూ అందరిలో భక్తి భావాలు పెంపొదిస్తూ హిందువులను సంఘటితం చేస్తున్నటువంటి శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. యువత ఆధ్యాత్మిక భక్తి భావాలు కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, సమాజాన్ని మార్చేది నేటి యువకులేనని అన్నారు.అంతకుముందు వడ్డేపల్లి గ్రామంలో గల శివాలయంలో రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల కృష్ణ మహారాజ్ శిష్య బృందం సభ్యులు గంగా ప్రసాద్, రాజు, అశోక్ గౌడ్, రాజ్ కుమార్, యాదగిరి, భూమయ్య, పురుషోత్తం, దేవి సేటు, మంజుల, గంగాధర్, శ్రీనివాస్, ఈశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాల బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై అనుమతి లేకుండా వేసిన బోరు సీజ్



ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్ )సెప్టెంబర్ 9

ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మాన్ పల్లి సచివాలయం పరిధిలో ఇటీవల కొందరు వ్యక్తులు గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమంగా నీటి వసతి కోసం బోరు వేసిన సంగతి ప్రజా జ్యోతి దినపత్రిక చేయగా ఇందల్వాయి మండలం అభివృద్ధి అధికారి అనంతరావు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ అనుమతు లేకుండా వేసిన బోరు బావిని మంగళవారం పంచాయతీ సిబ్బందితో కూల్చి వేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా బోరుబాలును తవ్విన. అక్రమంగా నిర్మాణం చేసిన తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం కూల్చి వేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామపంచాయతీ నుండి ఇలాంటి అనుమతి లేకుండా శు క్రవారం పంచాయితీ పరిధిలోని రోడ్డులో బోరు మోటర్లు వేయడం సరికాదని హెచ్చరించారు. దీనంతటికీ నిజామాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు మేము బోరు వేయడం జరిగిందని యజమానులు చెప్పడం అస్య స్పదంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందల్వాయి మండలంలోని ఇంచార్జ్ఎంపీ ఓ ది పాండు.సంఘటన స్థలానికి చేరుకుని బోరు మోటర్ ప్రభుత్వ స్థలంలో ఉందా లేదని విచారణ నిర్వహించారు. అట్టి విచారణ మేరకు ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా బోర్ వేయడం యజమానులు చేసిన తప్పిదంగా భావించి అటు యొక్క బోరు మోటర్ కలెక్షన్ ను తొలగించారు. తధానంతరం ప్రభుత్వ అనుమతి లేకుండా బోర్వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్. గ్రామపంచాయతీ సిబ్బంది నరేందర్. తదితరులు పాల్గొన్నారు

## మొరం పోసిన అధికారులు



సిరికొండ: సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాలలు గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పాఠశాలలో కళాశాలలో ఆవరణ మొత్తం నీటితో నిండి ఉండడాన్ని సిరికొండ పర్యటన భాగంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాఠశాలను సందర్శించి సందర్భంగా. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ఆవరణలో నీళ్లు ఉండకుండా కల్వాట్లు నిర్మించే విధంగా చూడాలని పంచాయతీరాజ్ డిఈ హైమద్ హుస్సేన్ ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశంతో సోమవారం నీళ్లు ఆగిన ప్రదేశంలో విద్యార్థులు నడవడానికి ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలలో మొరం పోయడం జరిగింది. ఇదివరకు ఆగి ఉన్న నీళ్లు మొరం పోయడంతో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి అధికారులకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.